# ఆర్మూర్ లో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలు

-

1. జిల్లాలో ఎర్రజొన్న రైతులకు రావలసిన 11.5 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లిస్తుంది.
2. SRSP నీటిని తరలించి పట్టణంలో 114 కోట్ల రూపాయలతో మంచి నీటి పథకానికి శంకుస్థాపన.
3. ఆర్మూర్ లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు.
4. ఆర్మూర్ లో సబ్ జడ్జి కోర్టు ఏర్పాటు.
5. మున్సిపాలిటి భవనం మంజూరు.
6. మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మిస్తాం.
7. AC నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం.
8. పట్టణంలో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తాం.
9. ధోబి ఘాట్ నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని అధికారులకు ఆదేశం.

<u>అంకాపూర్ లో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలు</u>

1. అంకాపూర్ గ్రామాన్ని వ్యవసాయ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతాం.
2. రూ. 75 లక్షలతో పెద్ద ప్లాట్ ఫాం నిర్మాణం.
3. MP నిధుల నుండి గ్రామంలో కమ్యూనిటి హాల్ నిర్మాణం.
4. రూ. 35 లక్షల MP నిధులతో PACS భవనం నిర్మాణం.
5. గ్రామంలో ఇండ్లు లేని 116 నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆదేశం.
6. అంకాపూర్ గ్రామంలో పేదలకు 2 బెడ్ రూములతో ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని

ప్రారంభిస్తాము. గ్రామంలో మోడల్ కాలనీ నిర్మిస్తాం.

7. రూ. 1.75 కోట్లతో లక్ష్మాపూర్ –అంకాపూర్ రహదారిని నిర్మిస్తాం.

8. 100 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తాం.

9. గ్రామంలోని అన్ని వ్యవసాయ క్షేత్రాల్లో ప్రభుత్వ ఖర్చుతో భూసార పరీక్షలు నిర్వహిస్తాం.

10. ప్రతి బోర్ వెల్ లో వచ్చే నీటిని ప్రభుత్వ ఖర్చుతో పరీక్షీస్తాం.

11. నీటిలో ఫ్లోరైడ్ శాతాన్ని తగ్గించే పరికరాల వినియోగాన్ని ప్రోత్సహిస్తాం.

12. గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా 6 గ్రీన్ హౌస్ యూనిట్ లను ప్రారంభిస్తాం.
13. రూ. 1.5 కోట్ల వ్యయంతో సోలార్ ఫెన్సింగ్ వేసి అడవి పందుల బారీ నుండి పంటలను కాపాడుతాం.
14. రూ. 2 కోట్ల విలువైన ట్రాక్టర్ పాలిషింగ్ మిషన్ ను అందిస్తాం.
15. రూ. 1.25 కోట్లతో పసుపు తీసే యంత్రాలను కొనిస్తాం.
16. గ్రామంలో రైతు శిక్షణ కేంద్రం, అథితి గృహం నిర్మిస్తాం.
17. తీగ జాతి పందిర్లకు 75 శాతం సబ్సిడి ఇస్తాం.

# <u>నిజామాబాద్ సమీక్షలో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు</u>

1. వి.ఐ.పిలకు స్వాగతం చెప్పడానికి బడి పిల్లలను రోడ్లపైకి తీసుకరావడాన్ని ఈ రోజు నుండి నిషేదిస్తున్నాము.
2. వరంగల్, ఖమ్మం, నిజామాబాద్,కరీంనగర్ నగరాల సమగ్ర అభివృద్ధి భాద్యతను నేనే స్వీకరిస్తా.
3. టెండర్లలో శాఖల వారిగా కాంట్రాక్టర్లను ఎంపిక చేసే పద్దతికి స్వస్తి పలకాలి. అన్ని టెండర్లలో అందరు కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలి.

4. మున్సిపాలిటి, పంచాయతిలలో నిర్మాణం అనుమతులకు మొక్కలు నాటడాన్ని తప్పనిసరి చేస్తూ చట్టం తెస్తాం.
5. జున్ 2015, జున్ 2016 కోసం మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రణాలికలు సిద్దం చేయాలి.
6. అన్ని నగరాలకు రింగు రోడ్డు నిర్మించాలి.
7. అన్ని నగరాలు మున్సిపాలిటిలలో కావలసినన్ని పార్కులు, స్మశాన వాటికలు, బరేల్ గ్రౌండ్స్, కూరగాయల మార్కెట్లు, నాన్ వెజ్ మార్కెట్లు, స్మృతి వనాలు, డంప్ యార్డులు ఏర్పాటు చేయాలి.
8. తెలంగాణలోని నగరాలన్నీ స్లమ్ ఫ్రీ నగరాలుగా మారాలి.